పొగ మానితే.. 'షుగర్' తగ్గునోయ్!

- ధూమపానంతో టైప్-2 డయాబెటిస్ ముప్పు
- పొగ మానేస్తే 30-40% తగ్గనున్న రిస్క్
- ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పష్టీకరణ
- నేడు ప్రపంచ మధుమేహ దినోత్సవం

హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ): పొగ తాగేవారికి ఊపిరితిత్తుల సమస్యలు వస్తాయని అందరికీ తెలిసిందే. కానీ.. ధూమపానంతో టైప్-2 డయాబెటిస్ ముప్పు పెరుగుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తున్నది. మధుమేహం వచ్చిన తర్వాత కూడా ధూమపానం కొనసాగిస్తే గుండె పోటు, బ్రెయిన్ స్ట్రోక్ వంటి తీవ్ర సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నదని స్పష్టం చేసింది. మంగళవారం 'ప్రపంచ మధుమేహ దినోత్సవం' సందర్భంగా డబ్ల్యూహెచ్‌వో ఇటీవల ఓ నివేదికను విడుదల చేసింది. ధూమపాన అలవాటు లేనివారితో పోల్చితే పొగతాగేవారికి టైప్-2 డయాబెటిస్ వచ్చే ముప్పు 30-40 శాతం ఎక్కువని ఈ నివేదిక పేర్కొన్నది. ధూమపానాన్ని మానేస్తే షుగర్ వ్యాధి వచ్చే ముప్పు కూడా 40 శాతం వరకు తగ్గుతుందని స్పష్టం చేసింది. మన శరీరంలోని పిత్తాశయం (పాంక్రియాస్)లో ఉండే బీటా కణాలు ఇన్సులిన్ ఉత్పత్తి, నియంత్రణలో కీలకపాత్ర పోషిస్తాయి. పొగతాగినప్పుడు 7 వేలకుపైగా రసాయనాలు శరీరంలోకి వెళ్తాయి. వీటిలో 69 రసాయనాలతో క్యాన్సర్ ముప్పు పొంచి ఉన్నదని, ముఖ్యంగా పిత్తాశయంలోని బీటా కణాల పనితీరును నికోటిన్ తీవ్రంగా దెబ్బతీస్తుందని అనేక అధ్యయనాలు చెప్పున్నాయి. ఇది దీర్ఘకాలం కొనసాగితే టైప్-2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఉన్నదని డబ్ల్యూహెచ్‌వో స్పష్టం చేసింది. దీని వల్ల పొగ తాగేవారికే కాకుండా వారి చుట్టూ ఉన్నవారికీ ముప్పు పొంచి ఉన్నదని పేర్కొన్నది.

అగ్నికి ఆజ్యం పోసినట్టే

ధూమపానంతో టైప్-2 డయాబెటిస్ ముప్పు పెరుగుతుంది. మధుమేహం వచ్చిన తర్వాత కూడా ధూమపానాన్ని కొనసాగిస్తే అగ్నికి ఆజ్యం పోసినట్టే. రక్తనాళాలు ధ్వంసమై గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వంటి ముప్పు పెరుగుతుంది. ముఖ్యంగా గుండెపోటు ముప్పు 10-15 రెట్లు పెరుగుతుంది. ఇది రోజురోజుకూ అధికమై జీవన కాలం తగ్గుతుంది. డయాబెటిస్ వచ్చిన వారు పొగ తాగడాన్ని మానేస్తే 3-4 ఏండ్లలో గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ ముప్పు తగ్గుతుంది. ఇందుకోసం వారు కఠిన ఆహార నియమాలు పాటించాలి. వ్యాయామాలు చేయాలి. కనీసం ప్రతి మూడు నెలలకు ఒకసారి బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకొని నిర్దేశిత ప్రమాణాలకు లోబడి ఉన్నాయో లేదో చూసుకోవాలి.

- డాక్టర్ శరత్‌రెడ్డి, కార్డియాలజిస్ట్, మెడికవర్ హాస్పిటల్ డైరెక్టర్

ప్రమాదం ఏమిటి?

పొగాకు వాడకం వల్ల రక్తనాళాల గోడలు మందంగా తయారై అడ్డంకులు ఏర్పడతాయి. టైప్-2 డయాబెటిస్ ఉన్నవారు పొగాకు తాగితే హృదయ సంబంధ వ్యాధులు, ముఖ్యంగా గుండెపోట్లు పెరుగుతాయి. పొగాకు వాడకం పుట్ అల్సర్లను తీవ్రతరం చేస్తుంది. గాయాలు తొందరగా నయం కావు. దీనినే డయాబెటిక్ న్యూరోపతి అంటారు. దీనితోపాటు కంటి రెటీనాలోని రక్తనాళాలు దెబ్బతిని చూపు మందగిస్తుంది. దీనినే డయాబెటిక్ రెటినోపతి అంటారు. మూత్రపిండాలు విఫలం కావడం, బ్రెయిన్ స్ట్రోక్స్, లింఫ్ అవయవాల విచ్ఛేదనం, చర్మ సంబంధ సమస్యలు, ఇన్ఫెక్షన్లు, వినికిడి శక్తి తగ్గడం, నిద్రలేమి, డిమెన్షియా, అల్జీమర్స్ వంటి వ్యాధులకు దారితీస్తాయని డబ్ల్యూహెచ్‌వో పేర్కొన్నది.

టైప్-2 డయాబెటిస్ లక్షణాలు

టైప్-2 డయాబెటిస్ లక్షణాలు నెమ్మదిగా బయటపడతాయని, కొన్నేండ్లపాటు ఈ వ్యాధిని గుర్తించలేమని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో దాహం, ఆకలి పెరగడం, ఎక్కువసార్లు మూత్రానికి వెళ్లడం, బరువు వేగంగా తగ్గడం, విపరీతమైన అలసట, కంటిచూపు మందగించడం, గాయాలు నెమ్మదిగా తగ్గడం, తరుచూ ఇన్ఫెక్షన్లు రావడం, కాళ్లు, చేతులు పట్టేసినట్టు కనిపించడం, చర్మం ముదురు రంగులోకి మారడం, మెడ, చంకల్లో చర్మం నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

ఒకట్రెండు రోజుల్లో అల్పపీడనం

- తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ) : ఒకట్రెండు రోజుల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్టు భారత వాతావరణ శాఖ తెలిపింది. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పలు చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వెల్లడించింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు కురవొచ్చని తెలిపింది.

'గీతం' పీహెచ్‌డీలో ప్రవేశాలు

హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ) : పీహెచ్‌డీలో ప్రవేశాలకు ప్రతిష్ఠాత్మక గీతం డీమ్డ్ యూనివర్సిటీ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. ఇంజినీరింగ్, సైన్సెస్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్, హ్యుమానిటీస్, లా, పబ్లిక్‌పాలసీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 20 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని వర్సిటీ తెలిపింది. పీహెచ్‌డీ పరీక్షను డిసెంబర్ 10న నిర్వహించి, 2024 జనవరి 12న ఫలితాలు విడుదల చేస్తామని పేర్కొన్నది.

మెడికల్ పీజీ కోర్సులపై నకిలీ లేఖలు

- కాలేజీలు జాగ్రత్త అంటూ నేషనల్ మెడికల్ కమిషన్ హెచ్చరిక

హైదరాబాద్, నవంబర్ 13 (నమ స్తే తెలంగాణ): మెడికల్ పీజీ కోర్సుల గుర్తింపు, రెన్యూవల్‌కు సంబంధించి కొన్ని కాలేజీలకు నకిలీ లేఖలు వచ్చినట్టు గుర్తించామని నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)కు చెందిన పీజీ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు (పీజీఎంఈబీ) తెలిపింది. బోర్డు అధ్యక్షుడు విజయ్ ఓజా సంతకాన్ని ఫోర్జరీ చేసినట్టు గుర్తించామని పేర్కొన్నది. ఎన్ఎంసీ గుర్తింపు పొందిన కాలేజీలకు పీజీ కోర్సుల గుర్తింపు, రెన్యూవల్ లేఖలను ఈ-మెయిల్ ద్వారా, స్పీడ్ పోస్ట్ ద్వారా పంపిస్తామని పేర్కొన్నది. పోస్ట్ ద్వారా ఏమైనా లెటర్లు వస్తే ఈ-మెయిల్‌లో అదే లేఖ వచ్చిందో లేదో చూసుకోవాలని సూచించింది. అనుమానాలు ఉంటే బోర్డును సంప్రదించాలని కోరింది.

క్యాట్ అడ్మిట్‌కార్డులు విడుదల

హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ) : కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్)-2023 అడ్మిట్‌కార్డులు విడుదలయ్యాయి. ఎంబీఏ, పీజీడీఎం కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు తమ యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లను ఉపయోగించి అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. క్యాట్ పరీక్షను ఈ నెల 26న ఉదయం 8: 30 గంటల నుంచి 10 : 30 గంటల వరకు మొదటివిడత, మధ్యాహ్నం 12 : 30 గంటల నుంచి 2: 30 గంటల వరకు రెండోవిడత, సాయంత్రం 4 : 30 గంటల నుంచి రాత్రి 6 : 30 గంటల వరకు మూడోవిడతగా నిర్వహిస్తారు. క్యాట్‌కు హాజరయ్యేందుకు ఈ ఏడాది రికార్డుస్థాయిలో 3.30 లక్షల అభ్యర్థులు దరఖాస్తు చేసుకొన్నారు.

జనవరి 20, 21న టైపురైటింగ్ పరీక్షలు

హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ) : వచ్చే ఏడాది జనవరి 20, 21న టైపు రైటింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్టు సాంకేతిక విద్యామండలి కార్యదర్శి పుల్లయ్య తెలిపారు. ఇక షార్ట్‌హ్యాండ్ పరీక్షను జనవరి 28న నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆయా తేదీల్లో లోయర్, హయ్యర్ గ్రేడ్‌లను పరీక్షలుంటాయని వెల్లడించారు. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు డిసెంబర్ 16 వరకు ఫీజు చెల్లించాలని, రూ. 400 ఆలస్య రుసుముతో డిసెంబర్ 12 వరకు, రూ. 3వేల జరిమానాతో తాత్కాల్ కింద డిసెంబర్ 20 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చని వివరించారు. రూ. 5వేల ప్రీమియం తాత్కాల్ స్కీం కింద పరీక్ష రోజు ముందువరకు ఫీజు చెల్లించే అవకాశం కల్పించామని పేర్కొన్నారు.

ప్లకార్డులు ప్రదర్శించడంపై బీఆర్ఎస్ ఎంపీలకు నోటీసులు

- 28లోపు సమాధానం ఇవ్వాలని రాజ్యసభ చైర్మన్ ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ): భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ నాయకుడు కే కేశవరావుతో పాటు రాజ్యసభ ఎంపీలు కేఆర్ సురేశ్‌రెడ్డి, డీ దామోదర్‌రావు, వద్దిరాజు రవిచంద్ర, బడుగుల లింగయ్య యాదవ్‌కు సభా హక్కుల నోటీసులు జారీ అయ్యాయి. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల సందర్భంగా వీరంతా నిబంధనలకు విరుద్ధంగా రాజ్యసభలో ప్లకార్డులు ప్రదర్శించినట్టు వివేక్ ఠాకూర్ ఫిర్యాదు చేయడంతో రాజ్యసభ చైర్మన్ కార్యాలయం ఈ నోటీసులను జారీ చేసింది. ఈ నెల 28లోపు సమాధానం ఇవ్వాలని ఆ నోటీసుల్లో ఆదేశించారు.

హైదరాబాద్‌లో 15 చోట్ల ఐటీ సోదాలు

హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లోని నాగులపల్లి, పటేల్‌గూడతో పాటు గచ్చిబౌలిలోని మైహోమ్ భుజాలో ఐటీ సోదాలు కలకలం సృష్టించాయి. 15 ప్రాంతాల్లో ఇరవైకి పైగా బృందాలు సోదాలు చేశాయి. సోమవారం ఓ ఫార్మా కంపెనీ డైరెక్టర్ల ఇండ్లు, ఆఫీసులు, సిబ్బంది నివాసాల్లో సోదాలు చేశాయి. పన్ను ఎగవేయడంతోనే ఈ దాడులు జరిగినట్టు తెలుస్తున్నది.

552.73 కోట్ల విలువైన సొత్తు స్వాధీనం

హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్టోబర్ 9 నుంచి నవంబర్ 13 వరకు తెలంగాణ వ్యాప్తంగా రూ.552.73 కోట్ల విలువైన సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం నుంచి సోమవారం వరకు రూ.3.70 కోట్ల విలువైన మద్యం, డబ్బులు, బంగారం, డ్రగ్స్ పట్టుకొన్నారు. ఇప్పటికీ రూ.188.53 కోట్ల నగదు, రూ.83.16 కోట్ల విలువైన మద్యం, రూ.31.24 కోట్ల విలువైన డ్రగ్స్, రూ.178.96 కోట్ల బంగారు ఆభరణాలు, రూ.69.68 కోట్ల విలువైన ఉచితాలను సీజ్ చేశారు.

IN 4DX AT

పివిఆర్ ఐనాక్స్ పివిఆర్ సూపర్ ప్రీమియం (సుజన ఫోరం ప్రెస్టీజ్ మాల్ కెపిహెచ్‌బి ఇంగ్లీష్: 1.25,7.25 నెక్స్ గచ్చిబౌలి ఎర్రమంజిల్ - ఇంగ్లీష్: 1.55,7.55

ప్రసాద్ లార్జ్ స్క్రీన్ ఎఫ్ఐఆర్ గార్డెన్స్ ఇంగ్లీష్ 3డి: 12.00,4.35,6.40,11.20 | మూవీ మ్యాక్స్ ఎఎంబీఆర్ మాల్ కింద్రాబాద్ ఇంగ్లీష్ 3డి ATMOS :

ఎఎంబి సినిమాస్ గచ్చిబౌలి
ఇంగ్లీష్ 3డి: 10.40,12.40,5.35,7.55,10.25, ఇంగ్లీష్ 2డి 2.05,4.05

పివిఆర్ - ఐనాక్స్ పివిఆర్ సినిమాస్ : ఇనార్బిట్ మాల్, సైబరాబాద్, ఇంగ్లీష్-3డి:- 10.10,2.40, 8.25,11.00, సుజన ఫోరమ్ ప్రెస్టీజ్ మాల్, KPBH, ఇంగ్లీష్-3డి: 4.25,10.25, తెలుగు-2డి:- 10.25, ఐకాన్ హైదరాబాద్ నెక్స్ట్ గలేరియా, మాదాపూర్, ఇంగ్లీష్ 3డి ATMOS :- 10.40,4.50,11.00, ప్లే హౌస్ హైదరాబాద్ నెక్స్ట్ గలేరియా, పంజాగుట్ట, ఇంగ్లీష్-3డి:- 4.00, 3డి ATMOS:-10.40,8.05,10.40, తెలుగు- 3డి- 1.25, నెక్స్ట్ గలేరియా, ఎర్రమంజిల్, ఇంగ్లీష్-3డి:-10.40,4.50,11.00, మహేశ్వరి పరమేశ్వరి మాల్, కాచిగూడ, ఇంగ్లీష్- 3డి:- 10.50,4.30,10.50, జియస్ఎం మాల్, మియాపూర్, ఇంగ్లీష్ - 3డి:-11.20,5.10,10.50, తెలుగు-3డి:-2.45, సత్య నెక్లెస్ మాల్, కవాడిగూడ, ఇంగ్లీష్ 3డి ATMOS:11.00,1.50,8.00, హిందీ-3డి-4.30, అశోక, కూకట్‌పల్లి, ఇంగ్లీష్ 3డి ATMOS:- 11.20,2.00,7.55, యస్2 సినిమాస్, మల్లాపూర్, 3డి ATMOS: 10.00,4.50,10.40